# సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సస్యశ్యామలం

**ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు**
**మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా హరితోత్సవం**



మిర్యాలగూడ రూరల్ : అవంతీపురం హరితోత్సవ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, జూన్19 : సమైక్య రాష్ట్రంలో కరువు కాటకాలతో మోడువారిన తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రారంభించిన హరితోద్యమంతోనే సకాలంలో వర్షాలు కురిసి సస్యశ్యామలంగా మారిందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని అవంతీపురం గ్రామంలో నిర్వహించిన హరిత్సోవంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. తెలంగాణలో అటవీశాతం తక్కువగా ఉండడం వల్ల వర్షాలు కురియక ప్రజలు, రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. సీఎం కేసీఆర్ హరితహారాన్ని ప్రారంభించడంతో పాటు పల్లె నుంచి పట్నం దాకా అధికారులు, ప్రజలను భాగస్వాములను చేయడం వల్ల తక్కువ కాలంలోనే హరిత తెలంగాణగా మారిందన్నారు. రాష్ట్రం ఏర్పాటైన వెంటనే సాగు నీటిపై ప్రత్యేక దృష్టి సారించి, భారీ ఎత్తున ప్రాజక్టులు, ఎత్తిపోతల పథకాలు, చెక్ డ్యాంలు నిర్మించి వృథా నీటిని ఒడిసి పట్టి బీడు భూములను సాగులోకి తెచ్చి వరిసాగులో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానం నిలిపారన్నారు. మిర్యాలగూడ నియోజక వర్గంలో కూడా ప్రతి సంవత్సరం లక్షలాది మొక్కలను నాటి పల్లెల్లో పచ్చదనాన్ని పెంచామన్నారు. ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె పకృతి వనాలతో పల్లెలు పచ్చదనంతో వెలిగి పోతున్నాయన్నారు. హరితహారంలో ప్రజలందరూ భాగస్వాములై పచ్చదనాన్ని మరింతగా పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లాధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి, మండలాధ్యక్షుడు ఏడుకొండలు, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంపీఓ వీరారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పట్టపల్లి సైదయ్యాయాదవ్ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**గ్రామ గ్రామాన ..**

దామరచర్ల : మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో నిర్వహించిన హరితోత్సవంలో ఎంపీపీ ధీరావత్ నందిని పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమం వల్లే నేడు పల్లెలన్నీ పచ్చదనంతో నిండిపోయి కళకళలాడుతున్నాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆంగోతు లలిత, ఎంపీటీసీ బాలలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు బాల సత్యానారాయణ, వీర సైదులు, కె. నాగేశ్వర్‌రావు, జి. కృష్ణయ్య, కానసాని సోమయ్య, బంటురాము పాల్గొన్నారు.



దామరచర్లలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ, జడ్పీటీసీ

**అడవిదేవులపల్లి మండలంలో..**

అడవిదేవులపల్లి : మండలంలోని బంగారి కుంటతండాలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, సర్పంచ్ కుర్ర సుజాత, ఎంపీటీసీ కుర్ర కాంతీకృష్ణకాంత్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, ఎంపీడీఓ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి రవి, ఉపసర్పంచ్ సాలిరంగా, నాయకులు రవి, రంగా, బాలు, వార్డు సభ్యులు అంజి, చంద్రకళ, హరి పాల్గొన్నారు.

**మాడ్గులపల్లిలో హరితహారం**

మాడ్గులపల్లి : మండలంలోని కుక్కడం గ్రామంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బట్టు రాధమ్మామాధవరెడ్డి, పాఠశాల ప్రత్యేకాధికారి వసంత, పీఆర్ ఈఈ బాలూనాయక్, పంచాయతీ కార్యదర్శి షకీలాబేగం పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నంలో సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో కానుగు రాములు, కందుల సైదులు, రమణయ్య, లింగయ్య, నామిరెడ్డి శేఖర్‌రెడ్డి, రజిత, యాదమ్మ, జగ్గయ్య పాల్గొన్నారు.



వేములపల్లి : మొల్కపట్నంలో మొక్క నాటుతున్న సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి



అడవిదేవులపల్లి : బంగారుకుంటతండాలో మొక్క నాటుతున్న ఎంపీపీ బాలాజీనాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు



మాడ్గులపల్లి : కుక్కడంలో మొక్కను నాటి నీళ్లు పోస్తున్న సర్పంచ్ గోవిందరెడ్డి, స్థానికులు



హరితోత్సవంలో పాల్గొన్న ట్రైకార్ చైర్మన్

## హరితహారం దేశానికే ఆదర్శం

- ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

త్రిపురారం, జూన్ 19: హరితహారం దేశానికే ఆదర్శమని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని సత్యంపాడు గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ హరితహారంతో రాబోవు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సేవానాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బహునూతల నరేందర్, ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు చందునాయక్, ఉపసర్పంచ్ రంజిత్‌నాయక్, బాలూ పాల్గొన్నారు.



ఎంజీయూ అధికారులకు మంజూరు పత్రం అందజేస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

## ఎంజీయూ హాస్టళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

- ఉత్తర్వులు అందజేసిన మంత్రి సత్యవతి రాథోడ్

రామగిరి, జూన్ 19 : నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొత్త హాస్టళ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీనికి సంబంధించి ఈనెల 8న 'నమస్తే తెలంగాణ' మినీలో 'ఎంజీయూకు కొత్త హాస్టళ్లు' శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం విదితమే. అయితే హైదరాబాద్ రవీంద్రభారతిలో గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సదస్సులో హాస్టళ్ల నిర్మాణానికి రూ.20 కోట్ల నిధులు మంజూరు చేస్తూ సంబంధిత పత్రాలు ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కృష్ణారావు, ఓఎస్డీ ప్రొఫెసర్ అల్వాల రవికి గిరిజన అభివృద్ధి, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అందజేశారు. కాగా ప్రభుత్వానికి, గిరిజన సంక్షేమశాఖ వర్సిటీ అభివృద్ధికి సహకారం అందిస్తున్నందుకు ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ సీహెచ్.గోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ

మిర్యాలగూడటౌన్, జూన్19: నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రైవేటు పాఠశాలలు కనీస నిబంధనలు పాటించకుండా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ మధ్య తరగతి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆకారపు అజయ్, వంగూరి గోపి, మంగళగిరి వేణు, మహేశ్ పాల్గొన్నారు.

## పశువుల సంత నిర్వహణకు బహిరంగ వేలం నిర్వహించాలని వినతి

కొండమల్లేపల్లి, జూన్ 19 : మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల సంత నిర్వహణకు బహిరంగ వేలం నిర్వహించాలని గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శి వీరబాబుకు వినతి పత్రం అందించారు. సంతవేలం గడువు తీరినప్పటికీ పాతవారే నిర్వహించడం సరికాదన్నారు. అక్రమంగా తైబజార్ వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో బోడ ఆశోక్, బూడిద మల్లేశ్, బూతరాజు లింగం, హబీబ్ స్థానిక యువకులు ఉన్నారు.

## రేషన్ డీలర్‌పై కేసు

గుర్రంపోడు, జూన్ 19: మండలంలోని చేపూర్ డీలర్‌పై రెవెన్యూ అధికారులు సోమవారం కేసు నమోదు చేశారు. కార్డుదారులకు బియ్యం సక్రమంగా అందించడం లేదని వచ్చిన ఫిర్యాదు మేరకు సివిల్ సప్లయ్ గిర్దావర్ ఎండీ హబీబ్ విచారణ చేపట్టారు. రేషన్ దుకాణంలో 117.20 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దాంతో డీలర్ యానక లక్ష్మమ్మపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## భావోజీలకు గౌరవ వేతనం మంజూరు

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, జూన్ 19 : నియోజకవర్గంలోని 45 దేవాలయాల అర్చకులు, భావోజీలకు ధూప, దీప నైవేద్యం పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం మంజూరు చేసిందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, కామన్ గుడ్ ఫండ్ నిధులతో నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కృత్రిమ గర్భధారణతోనే మేలైన జాతి దూడలు

- పశుగాణభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాస్‌రెడ్డి

పెద్దవూర, జూన్19 : కృత్రిమ గర్భధారణతోనే మేలైన జాతి దూడలు పుడతాయని జిల్లా పశుగాణభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి పాశం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని బసిరెడ్డిపల్లె గ్రామంలో నిర్వహించిన ఎన్ఏఐపీ కార్యక్రమంలో మేలుజాతి దూడలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాలమిత్రలు ప్రతి రైతు ఇంటికి వెళ్లి పశువులకు సేవలందిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అనేక రకాల ప్రోత్సాహకాలను అందిస్తుందని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నరల కొండయ్య, సూపర్ వైజర్ నడ్డి బాలరాజు యాదవ్, గోపాలమిత్ర లు కొప్పెర నాగయ్య, శ్రీనాథ్, సతీశ్, నాగర్జున పాల్గొన్నారు.



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుసిరెడ్డిపల్లి గ్రామంలో మేలురకాల దూడలను ప్రదర్శిస్తున్న అధికారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.
NT-307988-All

ప్లాటు డాక్యుమెంట్ పోయినది
డాక్యుమెంట్ నెం.13954/2022, బొమ్మ నాగరాజు S/o.చంద్రయ్య, సర్వే నెం.237/8, వార్డు నెం.13, గంధంవారిగూడెం, నల్లగొండలో గల 143 గ॥ప్లాటు ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. దొరికినవారు సంప్ర॥9515768671.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059